సూర్య
17వ వసంతంలోకి
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 15 ఫిబ్రవరి 2024
పేజీలు : 10

## పులికాదు.. హైనా సంచారం: ఫారెస్టు అధికారులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): దౌల్తాబాద్ మండలంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి కాజా ఫరూక్ అలీ ఆధ్వర్యంలో కొడంగల్ ఫారెస్ట్ బీట్ అధికారి ఎండీ. వహిద్ ఇద్దరు కలిసి దౌల్తాబాద్ అడవిలో చిరుత పులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా అటవీ సెక్షన్ అధికారి మాట్లాడుతు మండలానికి చెందిన కొందరు యువకులు పులి ఉందని ఇచ్చిన సమాచారం మేరకు అటవీ ప్రాంతంలో గాలింపు చేశామని, అటవీలో మొన్న రాత్రి పులి ఆనవాళ్లు ఉన్నాయని అనుమానం తో అడవిలోకి వెళ్లి గాలింపు చేస్తే హైనా గుర్తులు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా బయపడల్సిన అవసరం లేదని నక్క లేదా హై నాఆనవాళ్లు తప్ప పులి ఆనవాళ్లు కాదని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

- వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం
- కేసీఆర్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే నల్గొండలో సభ
- మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు జీవం పోయాలి
- సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి
- సర్వే నెం. 75లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి
- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 14) : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీజేపీ ప్రభుత్వం విస్మరించి పేదలకు అన్యాయం చేస్తుందని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని సర్వే నెం.75లో పేదలు గుడిసెలు వేసి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా పట్టణ కేంద్రంలోని బుధవారం కేజీఆర్ గార్డెన్‌లో ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి హాజరై చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీపీఐ జెండా ఎగరవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం పేదలను విస్మరించి కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకంకు నిధులను తగ్గించడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మిగతా 2లో

# 17వ తేదీన సదరం క్యాంపు స్లాట్ బుక్ చేసుకోవాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): వికలాంగులకు సదరం క్యాంపునకు సంబంధించి శని వారము ఈ నెల 17వ తేదీ ఉదయం 11 గంటల నుండి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసు కోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19, 20, 23, 26, 27 మార్చి 08, 09, 16, 19, 30వ తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వ హించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న (అంగ వైకల్యం-బుద్ధి మాంధ్యనీ,చెవుడు మూగ) దరఖాస్తుదారులు హాజరుకావాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ నెల 20, 21, 23, 27, మార్చి 06, 22, 26, 27వ తేదీల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందునిర్వహించే క్యాంపులకు (అంగ వైకల్యం, అంధులు) హాజరుకావాలని తెలిపారు. ఈ క్యాంపులకు సదరం సర్టిఫికెట్ పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసుకున్న వారు హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# కమిషనర్ సార్ అక్రమ కట్టడాలపై ఓ కన్నెయ్యండి !

- మేడ్చల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి సామ్రాజ్యం - అనుమతులు లేకుండా యధేచ్చగా కట్టడాలు - పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ రెడ్డి - పురపాలక సంస్థ ఆదాయానికి భారీగా గండి - క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అక్రమాలు బయటపడతాయి... : జాకెట ప్రేమ్ దాస్ - సూర్య దినపత్రికలో ప్రచురితమైన అక్రమ కట్టడాలపై సమాచారం సేకరించాం : టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణారెడ్డి




మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14) :మేడ్చల్ పట్టణంలో భవన నిర్మాణాల వ్యవహారంలో నిత్యం లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్లాన్ ఇవ్వడం దగ్గరి నుంచి భవనాల నిర్మాణానికి అనుమతి ఇచ్చే వరకు బిల్డర్లు చేతులు తడపాల్సిందే ! లంచాలు ఇస్తున్న బిల్డర్లు, అపారు మెంట్లు బిల్డింగ్ల నిర్మాణదారులు యధేచ్చగా నిబంధనలు అతిక్రమిస్తున్నారు. ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా అంతస్తులపై అంతస్తులను నిర్మిస్తూ పురపాలక సంస్థ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మిగతా 3లో

# కార్పొరేట్ కబంధ హస్తాల్లో కొత్త చెరువు

- అడ్డగోలుగా మురుగునీటిని చెరువులో కలుపుతున్న వైనం
- అయినా చొరవ చూపని అధికారులు, ప్రజా ప్రతినిధులు
- కొత్త చెరువును కాపాడాలని కోరుతున్న స్థానికులు పర్యావరణవేత్తలు





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : కోకాపేట్ కొత్త చెరువు కార్పోరేట్ సంస్థల నడుమ నలిగిపోతుంది. 72 ఎకరాల నాలుగు గంటల విస్తీర్ణంలో ఉన్న అందమైన కొత్తచెరువు నేడు 40 ఎకరాలు కూడా లేకుండా పోయింది. ఈ చెరువును ఎవరూ పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో కథలుగా ఇలా చెప్పుకోవాల్సిందే.. చుట్టూ ఆకాశాన్ని అందుకునేలా పెద్ద పెద్ద భవనాలు ఆ మధ్యలో అందమైన చెరువు అని పుస్తకాల్లో చెప్పుకునే రోజులు వస్తాయని స్థానికులు అంటున్నారు. మిగతా 2లో

# కార్పొరేట్ కబంధ హస్తాల్లో కొత్త చెరువు



మొదటిపేజీ తరువాయి...

కాపాడాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కార్పొరేట్ సంస్థలు ఇచ్చే కాసుల కక్కుర్తికి ఆశపడి కొత్త చెరువు అంతరించిపోవడానికి ఆజ్యం పోస్తున్నారు. తలా పిడికెడు పాపంలా కొత్త చెరువు చుట్టూ చేసి నిర్మాణదారులు ఎవరికి తోచినంతవారు చెరువులో మట్టి చదును చేస్తున్నారు. కొత్త చెరువును నమ్ముకొని 125 మంది మత్స్యకారుల కుటుంబాలు బ్రతుకుతున్నాయి. గత ప్రభుత్వం కొత్త చెరువులో మురుగునీరు చేరి చెరువు కలుషితం కాకుండా ఎస్‌టీపీ ప్రాజెక్టును ఏర్పాటు చేసి చెరువులోకి వచ్చే మురుగునీరుని శుద్ధి చేసి చెరువులో కలిసే విధంగా ఏర్పాటు చేసింది. కానీ కొంత మంది కార్పొరేట్ సంస్థలు మురికి నీటిని శుద్ధి చేయకుండా కొత్త చెరువులో కలుపుతున్నారు. దీని ద్వారా చెరువులో ఉండే చేపలు చనిపోతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కోకాపేట్ కొత్త చెరువు మత్స్యకారుల అధ్యక్షుడు కానాపురం సత్యనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. కోకాపేట్ కొత్త చెరువు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. ఈ చెరువు చుట్టూ బడా వ్యాపారస్తులు వారి పలుకుబడిని ఉపయోగించుకొని చెరువును కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ హెచ్ఎండీఏ అధికారులు ఇచ్చిన రికార్డుల ప్రకారం కొత్త చెరువు 72 ఎకరాల 4 గుంటలు ఉందని అన్నారు. కానీ ప్రస్తుతం ఈ చెరువు 40 ఎకరాలు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని కాపాడుకోవాలనే సంకల్పంతో తాము ఇరిగేషన్ అధికారులను పలుమార్లు చెరువు చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలని కోరగా వారు కనీసం పట్టించుకోవడం లేదని చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రాంతమంతా కాంక్రీట్ జంగల్‌గా మారిందని అన్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల విలువ కోట్లల్లో ఉండటంతో కార్పొరేట్ సంస్థలు కొత్త చెరువు కబ్జా చేసేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. మత్స్యకారుల కుటుంబాలు అంతా కలిసి చెరువును కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఉన్నతాధికారులు పర్యావరణవేత్తలు అందరూ కలిసి కొత్త చెరువును కాపాడుకునేందుకు సహకరించాలని వారు కోరారు. కొత్త చెరువు ప్రత్యేకత ఏంటంటే ఈ చెరువులో చలికాలంలో సేద తీరడానికి దేశ విదేశాల నుంచి అరుదైన పక్షిజాతులు వస్తున్నాయని, వాటిని చూడడానికి ఫోటోలు దింపుకోవడానికి పర్యావరణ ప్రేమికులు వస్తుంటారని తెలిపారు. ఇంత అందమైన కోకాపేట్ కొత్త చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని సత్యనారాయణ ముదిరాజ్ వివరించారు.



భానాపురం సత్యనారాయణ ముదిరాజ్, కోకాపేట్ కొత్త చెరువు అధ్యక్షులు

**చెరువులోకి మురుగునీటి మళ్లింపు..**

కోకాపేట్ కొత్త చెరువులో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మురుగునీరు చెరువులోకి రాకుండా గత ప్రభుత్వం ఎస్టీపీ లైన్ ఏర్పాటు చేసింది. అయినా కూడా కొంత మంది దుర్మార్గులు మురుగునీరును చెరువులోకి మరలించి చెరువును కలుషితం చేస్తున్నారు. ప్రధానంగా ఘర్ సంస్థకు చెందిన బవంతుల నుంచి విపరీతమైన మురుగునీరు చెరువులోకి చేరుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...** కేసీఆర్ తీసుకువచ్చిన జీవో 58తో పేదలకు పట్టాలు ఇవ్వలేకపోయిందన్నారు. జీవో నెం.59ను క్రమబద్ధీకరణతో అక్రమదారులకు లాభం జరిగిందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రాణం తీశారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు జీవం పోయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్న నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం చేసే విధంగా పేదలకు ఇండ్ల పట్టాలు అందించాలని సూచించారు. పేదలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం కొనసాగిస్తుందన్నారు. కేసీఆర్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే నల్గొండలో సభ ఏర్పాటు చేశారని ఆరోపించారు. మేడిగడ్డలో నిర్మించిన ప్రాజెక్టు నిర్మాణంలో బ్రిడ్జీ కృగి పోవడానికి కారకులు ఎవరైన వదిలిపెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ సర్వే నెం.75లో 4ఎకరాల్లో 700 మంది ఇళ్లు లేని పేదలు గుడిసెలు వేసుకున్నారని, వారందరికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ్ రవీంద్రచారి, ముత్యాల యాదిరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మ, ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుభాన్‌రెడ్డి, ఏఐటీయూసీజిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణచారి, బీకేయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య,చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, శంకర్‌పల్లి మండలాల ప్రధాన కార్యదర్శులు సత్తిరెడ్డి, సుదీర్, శ్రీనివాస్, జంగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు వడ్ల మంజుల, నాయకులు మక్బుల్, శివ తదితరులు ఉన్నారు.

## మంతన్ గౌరెల్లిలో నీటి సమస్యను పరిష్కరించండి

**- గ్రామ అధికారులతో సమావేశం - ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్**



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): మండల పరిధిలో మంతన్ గౌరెల్లి లో నీటి సమస్య పరిష్కరించాలని ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అనంతరం గ్రామ కార్యాలయంలో స్పెషలాఫీసర్ ఉస్మాన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడం వలన బోరు బావులు అడుగంటడంతో నీటి సమస్య ఏర్పడుతుందని గ్రామాన్ని సందర్శించి అధికారులు ఎంపీటీసీ పరిశీలించారు. సాగర్ వాటర్ తో పాటు ప్రస్తుతం ఉన్న బోర్ నీటిని ఉపయోగించుకోవాలని సమావేశంలో సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల మంజూరు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): గత శాసన సభ ఎన్నికల్లో రాంపూర్ గ్రామ ముదిరాజ్ సోదరులకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఇచ్చిన మాట మేరకు ఎమ్మెల్యే నిధుల నుండి ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్‌రెడ్డి, రెడ్డి, మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య ముదిరాజ్ సోదరులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెంకట్ రెడ్డి, ఎన్నం రాజు, శంకరయ్య, జంగయ్య, జంగిలి, జగదీష్, పాల్గొన్నారు.

## పంటల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి**

**- మల్కాపూర్ గ్రామంలో పంటల నమోదు ప్రక్రియ పరిశీలన**



చేవెళ్ల, మేజర్ న్యూస్, (ఫిబ్రవరి 14) : పంటల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణాధికారులు చేస్తున్న యాసంగి సీజన్ పంటల నమోదు ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి తులసితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి మాట్లాడుతూ.. పంటలు పండించే ప్రతి రైతు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వేసిన ప్రతి పంటలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో ఏఈఓలు నమోదు చేస్తున్నారని , లేని యెడల ధాన్యం కొనుగోలు తదితర ప్రభుత్వ సౌకర్యాలు కోల్పోతారని, ప్రతి ఒక్కరూ విధిగా ఆన్‌లైన్ పంటల వివరాలను పొందుపర్చుకునే విధంగా కృషి చేయాలని రైతులకు సూచించారు. డీఏవో వెంట మండల వ్యవసాయ విస్తరణాధికారి వరుణ్, రైతులు నవపేట్ కాంతిరెడ్డి, శేరి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 14); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ గణేష్ కాలనీలో సి సి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ కార్పొరేటర్ బందారి మనోహర్ తోపాటు కాలనీ వాసులతో కలిసి మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పరిశీలించారు. తక్షణమే రహదారి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బందితోపాటు కాలనీవాసులు మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతుకంతో వలస కార్మికుడు మృతి



కేశంపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో పౌల్ట్రీ షెడ్ లో వలస కార్మికుడు సునావర్ (35) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రానికి చెందిన సునావర్, గత 15 రోజుల నుండి నిల్య నాయక్ పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్నడు బుధవారం మిక్సింగ్ మిషన్ దగ్గర విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## వరిలో అగ్గి తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**మండల వ్యవసాయ అధికారి రాజు**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : యాసంగి వరి నాట్లు నాటే రైతులు వరి మళ్ళకు సోకే అగ్గి తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రాజు తెలియజేశారు. మండల పరిధిలోని వెల్జాల గ్రామం రెవెన్యూలోని ఆయిలు పెంటయ్య గౌడ్, చింతకాయల అంజయ్య, బొద్దుపల్లి వెంకయ్య వరి పంటను బుదవారం మండల వ్యవసాయ అధికారి రాజు పరిశీలించడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి నారుమళ్ళల్లో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం, తెగులు నివారణకు 0.5 గ్రాములు ట్రై సైక్లోజోల్ లేదా వన్ పాయింట్ ఫైవ్ ఎంఎల్ ఐసో ప్రో తయోలిన్ లీటర్ నీటికి కల్పి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్ సార్ అక్రమ కట్టడాలపై ఓ కన్నేయ్యండి !

- మేడ్చల్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి సామ్రాజ్యం
- అనుమతులు లేకుండ యధేచ్ఛగా కట్టడాలు
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ రెడ్డి
- పురపాలక సంస్థ ఆదాయానికి భారీగా గండి
- క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అక్రమాలు బయటపడతాయి...: జాకెట ప్రేమ్ దాస్
- సూర్య దినపత్రికలో ప్రచురితమైన అక్రమ కట్టడాలపై సమాచారం సేకరించాం : టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణారెడ్డి







మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14) :మేడ్చల్ పట్టణంలో భవన నిర్మాణాల వ్యవహారంలో నిత్యం లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్లాన్ ఇవ్వడం దగ్గరి నుంచి భవనాల నిర్మాణానికి అనుమతి ఇచ్చే వరకు బిల్డర్లు చేతులు తడపాల్సిందే ! లంచాలు ఇస్తున్న బిల్డర్లు, అపారుమెంట్ను బిల్డింగ్ల నిర్మాణదారులు యధేచ్ఛగా నిబంధనలు అతిక్రమిస్తున్నారు. ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా అంతస్తులపై అంతస్తులను నిర్మిస్తూ పురపాలక సంస్థ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మేడ్చల్ పట్టణంలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టవేసేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా.. నిర్మాణాలు ఆగటం లేదు. టౌన్ ప్లానింగ్ అధికారులు అందినంతకాడికి దండుకుంటు అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా అండగా నిలుస్తుండటంతో.. అక్రమ నిర్మాణ దారులు తమ పనులను నిరాటంకంగా చేసుకుంటున్నారు. మేడ్చల్ పట్టణంలోని కేవెల్లార్ ఫేజ్1, ఫేజ్ 2తో పాటు మేడ్చల్ పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో ఉన్న కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ విభాగం లో పనిచేస్తున్న అధికారితో పాటు కిందిస్థాయి సిబ్బంది సహకారంతో నిబంధనలకు వ్యతిరేకంగా గృహాలకు అనుమతులు తీసుకుని కమర్షియల్ షట్టర్లు వేయడం వెనుక టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ రెడ్డి హస్తముందని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ వ్యాపార సముదాయంపై చర్యలు తీసుకునేందుకు మేడ్చల్ పురపాలక సంఘం అధికారులు మీన మేషాలు వేస్తూ అక్రమ నిర్మాణాలు సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి.



గృహ, వాణిజ్య అవసరాల్లో ఏ పద్ధతిలో నిర్మిస్తున్నమో స్పష్టం చేయడంతో పాటు, అది సాధారణ భవనమా..? బహుల అంతస్థు భవనమా..? అనే విషయాన్ని దరఖాస్తులో చూపాలి. ఆ మేరకు మాత్రమే భవన నిర్మాణం జరగాలి. నిర్మాణం పూర్తయిన తరువాత రెవెన్యూ అధికారుల ద్వారా పన్ను లెక్క వేయించి ఆ మేరకు చెల్లించాలి. కానీ ఇక్కడి నుంచే అసలు తంతు మొదలవుతోంది. పట్టణంలో ఇది ఇష్టారాజ్యంగా జరుగుతోందనే వాదన బలంగా వినిపిస్తోంది. అందులో కొన్ని సాధారణ భవనాల కింద చూపుతూ భారీ అపార్టుమెంట్లు నిర్మించినట్లు తెలుస్తోంది. అనుమతులు, ప్లాన్ అప్రూవల్స్ సైతం పురపాలక విభాగాల్లో నమోదు కావడం లేదు. అంతే కాదు అపార్టుమెంటు నిర్మాణ వివరాలకు సంబంధించి పట్టణ ప్రణాళిక, రెవెన్యూ విభాగాల వద్ద సరైన సమాచారం లేదన్నది బహిరంగ రహస్యం. కొన్ని భవనాల్లో ఎంతమంది నివాసం ఉంటున్నారో కూడా లెక్కల్లో లేదు. పెద్ద పెద్ద బహుల అంతస్తు భవనాల్లో వాణిజ్య భవనాల్లో ఉన్న సెల్లార్ ఫ్లోర్ లో ఖాళీగా ఉండాలనే నిబంధన ఉంది. జీవో నంబర్ 541 ప్రకారం ఇందులో కేవలం వాహనాల పార్కింగ్ చేయటానికి మాత్రమే అవకాశం ఉంటుంది. తరువాత ఎలాంటి కట్టడాలు చేయడం దుకాణాలు, మాల్స్ నిర్వహించటం వంటివి చేయకూడదు. దీనికి సంబంధించి మార్పులతో కొత్తగా విడుదలైన జీవో నెంబర్ 168 ప్రకారం కూడా ఇవే అంశాలు స్పష్టమవుతున్నాయి.

**అసలు సూత్రదారుల వీరే..!**

అనుమతుల కోసం వచ్చే ఇంటి యజమానులను లంచాల కోసం వేధించే టౌన్ ప్లానింగ్ సిబ్బందే అక్రమ నిర్మాణాలకు ప్రధాన సూత్రదారులన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతి లేకుండా నిర్మించుకోమని అందినంత జేబులు నింపుకుని, ఆ తర్వాత ఇరుగు పొరుగు వారు ఫిర్యాదులు చేస్తే వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లగానే కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకోమని యజమానులకు సలహాలిచ్చేది కూడా క్షేత్రస్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బందేనన్న వాదనలున్నాయి. మరో వైపు అక్రమ నిర్మాణాలు, అనుమతులను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా భవనాలకు సంబంధించి కోర్టులో కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సూచిస్తూ తమపనైపోయిందనుకుంటున్నారే తప్ప. క్షేత్ర స్థాయిలో అనుమతుల్లేని నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న తమ సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న విషయం చర్చానీయంశంగా మారింది. పట్టణంలో బహుల అంతస్తుల నిర్మాణాల చిట్టా అక్రమాల పుట్టగా మారింది. నిబంధనలకు నీళ్లోదలటం వల్ల ఆకాశాన్ని తాకుతున్న ఖరీదైన గాలిమేడలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పురపాలక సంస్థలో ఏ విభాగాన్ని చూసినా అవినీతి అక్రమాల తంతు వేళ్లూనుకుపోయింది. బాధ్యత గల ప్రభుత్వాధికారులు లంచావతారం ఎత్తటం వల్ల అక్రమాలకు ఆయువుపట్టు బిగిస్తోంది. ఒక వైపు అడ్డగోలుగా అనుమతి లేకుండా జరుగుతున్న భవన నిర్మాణాల నుంచి రూ. లక్షలు పుచ్చుకుంటున్న అధికారులు మరోపక్క ప్రభుత్వానికి దక్కాల్సిన ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నారనే అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. అపార్టుమెంట్లు, పెద్ద పెద్ద భవనాల ఇంటి పన్ను వసూళ్లలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోణలు వినిపిస్తున్నాయి.

**నిబంధనలు ఇవి :**

వాస్తవానికి పురపాలక సంఘం పరిధిలో బహుల అంతస్థు భవనాలను నిర్మించాలంటే తొలుత స్థలానికి, భవన నిర్మాణానికి ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. తర్వాత సంబంధిత శాఖాధికారుల పర్యవేక్షణలో భవన నిర్మాణం చేపట్టాలి.





**క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అక్రమాలు బయటపడతాయి...: జాకెట ప్రేమ్ దాస్, బీజేపీ మేడ్చల్ పురపాలక ప్రధాన కార్యదర్శి**



టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు భారీగా అక్రమాలకు పాల్పడుతున్న విషయం ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే బయటపడుతుందని బీజేపీ మేడ్చల్ పురపాలక ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమదాస్ పేర్కొన్నారు. స్థానికంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డులతోపాటు మూడవ వార్డులో కొత్తగా నిర్మిస్తున్న భవనాల్లో చాలా వరకు నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్నారు. ఇందులో కొన్ని భవనాల్లో తీసుకున్న అనుమతుల కంటే అదనంగా అంతస్తులు నిర్మించడం, మరికొన్ని అనుమతులు తీసుకోకుండానే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ పురపాలక సంఘం నూతన కమిషనర్ నాగిరెడ్డిని బుధవారం కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

**అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం : టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణారెడ్డి**



మేడ్చల్ పట్టణంలో అక్రమంగా నిర్మించిన ప్రతి నిర్మాణానికి నోటీసులు అందజేసి 7 రోజులు సమయం ఇచ్చిన అనంతరం అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను వెంటనే కూల్చివేస్తాం. సోమవారం సూర్య దినపత్రికలో కట్టడాలపై ప్రత్యేకమైన ప్రతి బిల్డింగ్‌పై సమాచారం సేకరించాం వెంటనే నోటీసులు అందజేసి తదుపరి చర్యలు తీసుకుంటాం.

# విధుల పట్ల బాధ్యతగా ఉండాలి : ఎంపీడీవో రాఘవులు

- గ్రామ స్థాయిలో అభివృద్ధి పంచాయతీ కార్యదర్శులు బాధ్యత
- బషీరాబాద్ నూతన ఎంపీడీవోకి సన్మానం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రాఘవులు

బషీరాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 14)ః బషీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో రాఘవులును మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాగోలు మాట్లాడుతూ... ప్రతి గ్రామ కార్యదర్శి ఇచ్చినటువంటి టాస్కులు కష్టపడకుండా ఇష్టపడి చేయాలని ప్రకృతిని కాపాడాలన్నారు. పై అధికారులు అడిగిన ప్రశ్నకు తెలువదని చెప్పరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రమేష్, సూపర్డెంట్ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్ ఏపీఓ శారద, ఏ ఈ ఓ సూర్య ప్రకాష్ నారాయణ, ఏ పి యం పద్మారావు, ఎనర్జీఎస్ సిబ్బంది వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సమవేశంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

# జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన బాలికల గురుకుల విద్యార్థులు




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 14):

ఇటీవల నిర్వహించిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్( జేఈఈ) మెయిన్స్ 2024 పలితాలు మంగళవారం విడుదల అయ్యాయి. రంగారెడ్డి మహేశ్వరం గురుకులాల విద్యార్థినీలు ప్రతిభను చాటారు. 28 విద్యార్థులు మెయిన్స్ రాయగా 7 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ప్రతిభను చాటిన విద్యార్థులు ఏప్రిల్ జరిగే జేఈఈ ఆడ్వాన్స్‌కు అర్హులని ప్రిన్సిపల్ ఈ.మణిలక్ష్మి బుధవారం పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...

## అభినందించిన ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ

గురుకులాల్లో పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు మా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించడమే నిదర్శనమని, ఇతర కళాశాలలకు దీటుగా పలితాలు సాధించమన్నారు. వారిలో యు.అర్చన 81.15, బి.నిహారిక 76.89, వి.శ్రావణి 67.11, బి.సోనియా 62.36, జి.అక్షిత 51.365, వి.సింధు 49.2 లు ర్యాంకులు సాధించారు. ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదలతోనే ఇట్టి విజయం సాధించమన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గురుకులాలను ఏర్పాటు చేసి అందిస్తున్న వసతులతో విద్యార్థులు సద్వినియోగం చేసుకుని గొప్ప విజయాలు సాధ్యమవుతున్నాయన్నారు. మునుముందు మరిన్ని ఫలితాలు సాధించి మహేశ్వరం గురుకుల పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు సాధించి పెడుతామని ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

# ఇంకెన్నాళ్లు దళితులపై దాడులు

▶▶ జన్వాడ గ్రామంలో దళితులపై దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి ▶▶ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి ▶▶ చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 14) : ఎన్ని చట్టాలు ఉన్నా దళితులపై అఘాయిత్యాలు, దాడులు ఆగడం లేదని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామంలో దళితులపై, చర్చీపై ఆర్ఎస్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతల దాడులకు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచిన దళితులపై వేధింపులు, దాడులు ఆగడం లేదని మండిపడ్డారు. దళితులపై వివక్ష, వేధింపులు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నాయని, దళితుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో దళితులపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, దాడులు ఆగేవరకు దళిత సంఘాల పోరాటం ఆగదన్నారు. శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో దళితులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు అంబేద్కర్ యువజన సంఘాలు అండగా ఉంటాయని, వారి పక్షాన పోరాడుతామన్నారు. పోలీసులు విచారణ చేపట్టి నింధితులను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 14 : వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల ఆవరణలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిన్నారులచే ఎస్సై బలరాం నాయక్ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, దొంతు సత్యనారాయణ, ఆనంద్, దొంతు వుల్లయ్య, గుత్తి కవిత, అనూష, శ్రీశైలం, స్వామి, మహేష్, శ్రీకాంత్, తిరుపతయ్య, మాధవాచారి, ప్రభాకర్, ప్రవీణ్, మాణిక్యచారి పాల్గొన్నారు.



## యాచారం పోలీస్ స్టేషన్‌లో సీఐ శంకర్ కుమార్‌కు శాలువాతో సన్మానం

### కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుండ్లపల్లి మురళి




యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 14): యాచారం పోలీస్ స్టేషన్ లో నూతన సీఐ శంకర్ కుమార్ తో పాటు ఎస్సైలు వెంకట్ నారాయణ. గోపాల్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో ఘనంగా సన్మానించి.. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుండ్లపల్లి మురళి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం అనంతరం ఆయన మాట్లాడుతూ యాచారం మండల ప్రజలకు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ షరీఫ్. ఎమ్మార్పీఎస్ నాయకులు ముదిగొండ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్‌గా వసంత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14 )ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా వసంత నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందాయి. ఇక్కడ పనిచేసిన కమిషనర్ శ్యాంసుందర్ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్ళనున్నారు. ఆయన స్థానంలో ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ గా జల్ పల్లి కమిషనర్ గా పనిచేస్తున్న వసంత ఇక్కడికి రానున్నారు.

## మనికొండలో నూతన మున్సిపల్ కమిషనర్



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): మణికొండ మున్సిపల్‌లోని నూతనంగా మున్సిపల్ కమిషనర్‌గా భాధ్యతలు చెపట్టిన డి. ప్రదీప్‌కుమార్‌కి మున్సిపల్ సిబ్బంది స్వాగతం పలక డం జరిగింది. ఈ కార్య క్రమంలో మున్సిపల్ డిఈ దివ్యజ్యోతి, మేనేజర్ బిఎన్‌కె రమేష్, ఎఈ. సాయి మౌనిక, జెఎఓ వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో జవాన్‌లకు ఘననివాళి



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 14) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో వీరజావాన్‌లకు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ.... 2019లో పూల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్‌లను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని సూచించారు. వీదేశీ సాంస్కృతి వీడి భారతీయ యువత మన సాంస్కృతిని ఆచారించాలని సూచించారు. వాలెంటైన్స్ డే పేరుతో అనేక మంది అమ్మాయిలు బలవన్మరణంకు, అత్యాచారాలకు గరవుతున్నారని తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాధులు చేసిన పిరికి చర్యలకు అమరవీరులైన సీఆర్పీఎఫ్ జవాన్‌లా త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరిస్తూ అసంఘటిత కార్యక్రమాలకు దూరంగా ఉండి దేశం పట్ల దేశభక్తితో ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు నందిని, శివ, కార్తీక్, తరుణ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## బీజేఎంసీలో సమస్యల పరిష్కారించాలని ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను స్థానికులు కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు స్థానికంగా నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరితగతిన బ్రిడ్జి పనులు పూర్తి చేసి ఇంటర్ లింక్ వాటర్ కనెక్షన్ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పీ అండ్ టీ కాలనీలోని త్వరలోనే రిజర్వాయర్ నిర్మాణం పనులు మొదలు పెడుతామని హామీ ఇచ్చారు. లా అండ్ ఆర్డర్ సమస్యల దృష్ట్యా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను విన్నవించారు.



మహేశ్వరం పత్రిక విలేకరు ఎం.ప్రశాంత్ యాదవ్, పావని వివాహం బుధవారం కందుకూరు మండలం బైరాగిగూడ పంక్షన్‌లో నిర్వహించారు. నూతన వధూవరులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, నాయకులు సబావత్ కృష్ణ నాయక్, అందుగుల సత్య నారాయణ, నర్సింహ,విలేకరులు ఆశ్వీరించారు. మేజర్‌న్యూస్, కందుకూరు

# రేపు జరిగే బంద్‌ను జయప్రదం చేయండి

## వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సత్యయ్య



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): రేపు జరిగే దేశ వ్యాప్త సమ్మె, బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎహ్. సత్యయ్య, రఘురామ్ ప్రజలకు పిలుపునిచ్చారు. నేడు దోమ మండల కేంద్రంలో ఫిబ్రవరి 16న జరిగే బంద్ కరపత్రన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. కేంద్ర బిజెపి విదానాల ఫలితంగా దేశంలో పేదరికం పెరిగిందన్నారు. కార్పోరేట్లకు దేశ సంపదను దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలన్నారు. పేద మధ్య తరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్లు పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు, 10000 పెన్షన్ చెల్లించాలన్నారు. నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరించాలన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. 200రోజుల పనిదినాలు ,600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం అమలు చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు సీఎహ్. సత్యయ్య,శేఖర్,అంజిరావణ్, అంజి,శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

# అమర వీర జవాన్లకు నివాళ్లు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): దోమ మండల కేంద్రంలో పుల్వామా దాడిలో వీరమరణం పొందిన అమర వీర జవాన్లకు నివాళులర్పించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన దోమ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు గుర్నాథ్ రెడ్డి,యువ కులు దోమ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

# అరెస్టు అప్రజాస్వామికం

## కుర్వ నర్మదకిష్టప్ప, బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అరెస్టు అప్రజాస్వామికమని పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ కుర్వ నర్మదకిష్టప్ప బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జన్వాడలో దాడికి గురైన దళితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. అమాయక దళితులపై దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

# దోమ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

## లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ డిమాండ్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): దోమ మండలం, ఉదన్ రావు పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్‌కు తిమ్మాయపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 50/జీ/1 లో విస్తీర్ణం:1-09 ఎకరాలు ఉన్న భూమి ఉంది. అట్టి భూమిపై 2018 నుండి ఖాస్తులో ఉన్నాడు. గత నాలుగు నెలల క్రితం అయ్యూబ్ భూమిని కబ్జాదారులు పోలీస్ ల మద్దతో కబ్జా చెయ్యడం జరిగింది. కబ్జాకు పాల్పడిన కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చెయ్యాలని,కబ్జా ఇప్పించిన పరిగి డీఎస్పీ, దోమ ఎస్సై పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని నేడు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ...దోమ మండలం, తిమ్మాయిపల్లి గ్రామంలో సర్వే నెంబరు 50/జీ/1 లో విస్తీర్ణం:1-09 ఉదాన్ రావు గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ అనే వ్యక్తి 2018లో తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రాములమ్మ దగ్గర కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అప్పటినుండి ఆ భూములో ఖాస్తులో ఉండి ఆ భూమి చుట్టు పెన్సింగ్ కూడా చేసుకోవడం జరిగింది. గత 4 నెలలు క్రిందట తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన కొందరు కబ్జా దారులు సయ్యద్ అయూబ్ భూమి పెన్సింగ్ కడీలు విరగొట్టి కబ్జా చేసుకున్నారు.ఇట్టి కబ్జా దోమ ఎస్సై,పరిగి డీఎస్పీ గారికి పిర్యాదు చేసిన పట్టించుకోగపోక భూయాజమాని అయూబ్ ను భూమిలోకి పోవద్దని ఎస్సై బెదిరించారు. కాని కబ్జాదారునికి మాత్రం ఎస్సై, డీఎస్పీ ఇద్దరు సహకరించి కబ్జాదారుడు అక్రమంగా పంట వేసుకోవడానికి సహకరించడం దుర్మార్గం అన్నారు.గత 6 సంత్సరాలుగా ఖాస్తులో ఉన్న అయూబ్ ను ఖాస్తును కాపాడవలసిన పోలీసులు ఖాస్తులో ఉన్న అయూబ్ ను బెదిరించి ఖాస్తు నుండి లేపి కబ్జాదారులకు పోలీస్ లు కబ్జా ఇప్పించడం చట్టావిరుద్ధం అన్నారు.అసలు భూమి కబ్జా ఇప్పించే వంటి, సివిల్ కేసులలోకి పోలీస్ లు జోక్యం ఉండరాదాని అనేక సుప్రీం, హై కోర్ట్ తీర్పులు ఉన్నప్పటికీ డీఎస్పీ, దోమ ఎస్సై అట్టి నిబంధనలను తుంగలో తొక్కిరన్నారు. నాలుగు సార్లు ఎస్సై గారికి రెండు సార్లు డీఎస్పీకి పిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాని చివరికి అయూబ్ పై మరియు అతని స్నేహితునిపై కబ్జాదారులు దాడి చేసిన తరువాత ప్రజా సంఘాల జోక్యంతో వారిపై కేసు నమోదు చేసినారు. ఐనా ఇప్పటికి వారిపై తదుపరి చర్యలు ఏమి లేవు. ఈ ఘటనపై డీజీపీ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చేసి, డీఎస్పీ,ఎస్సైలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఫిబ్రవరి 19 న దోమ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని ప్రజా సంఘాల హెచ్చరించారు.

## నాణ్యతా ప్రమాణాలతో భూగర్భ డ్రైనేజీ పనులను చేయాలి

### ● కార్పొరేటర్ భూక్యా సుమన్ నాయక్



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్యా సుమన్ నాయక్ తమ డివిజన్ పరిధిలోని రాజశేఖర్ కాలనీ, సాయిభవాని కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు. ఈ మేరకు కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న పనులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. డివిజన్ పరిధిలో ఏలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని అన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులను పూర్తి చేయాలని, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కాంట్రాక్టర్ల కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎలిగొండయ్య,గోవిందచారి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న గిరిజన నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయాల నిర్మాణానికి కుల్కచర్ల మండల పరిధిలోని చాకల్ పల్లి తండాలో సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ నాయక్ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ ఆలయాన్ని నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా ఆలయ నిర్మాణ పనులు చేపడతామని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, గ్రామ నాయకులు సున్నవత్ మోహన్, వడిత్య గోపాల్, పత్లవత్ రవీందర్, బానవత్ ప్రవీణ్, పత్లవత్ నార్య, పత్లవత్ ధన్సింగ్, పత్లవత్ గోబ్రియ, వడిత్యా రాములు, సున్నవత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): కుల్కచర్ల మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవీకి పాఠశాల నిర్వాహకులు సౌమ్య వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. బాసర క్షేత్రాన్ని తలపించేలా వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్చన, ఉపాధ్యాయ బృందం జగదీష్, భువనచంద్ర, శ్రీలత, చంద్రకళ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు

# తాండూరు ఎంపీడీవోగా కె. విశ్వప్రసాద్

## ఆహ్వానం పలికిన పంచాయతీ కార్యదర్శులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): తాండూర్ మండల ఎంపీడీవోగా కె విశ్వ ప్రసాద్ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా కంది మండలం నుంచి ఆయన బదిలీపై తాండూర్‌కు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన సుదర్శన్ రెడ్డి నల్గొండ జిల్లాకు బదిలీఅయ్యారు. మండల పరిషత్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రతన్ సింగ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గౌతాపూర్ పంచాయతీ కార్యదర్శి ఫక్రోజి, కోట బాస్ పల్లి కార్యదర్శి లాలప్ప, సెక్రెటరీ ఇస్మాయిల్, అమరేశ్వరి, భవాని, ఆనంద్,సిబ్బంది పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి.... చిన్నారులకు అక్షరాభ్యాసం



బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14); 12 వ డివిజన్ చింతలకుంట కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12 వ డివిజన్ చింతలకుంట అంగన్వాడి కేంద్రంలో విటమిన్ ఎ,తో పాటు వసంత పంచమి పురస్కరించుకొని మహా సరస్వతి కి చిన్నపిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్ పాల్గొని వారి చేతుల మీదుగా చిన్నపిల్లలకు పలక బలపం ఇచ్చి వారికి అక్షరాభ్యాసం చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలకి విద్యా చాలా ముఖ్యమైనది వారి భవిష్యత్తుకు పునాది చక్కని విద్య తో పాటు అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని భావిస్తున్నాని అన్నారు. పిహెచ్ సి సెంటర్ ద్వారా 9 నెలల నుండి 5 సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు ఏ విటమిన్ ద్రావణం చుక్కలు 12 వ డివిజన్లో ఉన్నటువంటి పిల్లల కందరికీ వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి,ఆయా మంజుల,ఆశ వర్కర్లు, లక్ష్మి, రాణి, కాలనీవాసులు వెంకటేష్, పాల్గొన్నారు.

# ముట్పూర్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతిదేవి ప్రత్యేక పూజలు





కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 14 ) : మండల పరిధిలోని ముట్పూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా వసంత పంచమి జరుపుకున్నారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతిదేవి విగ్రహానికి ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాదానోపాధ్యాయులు మోహన్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులందరు సరస్వతిదేవిని మనసులో ఆరాదిస్తూ మంచి చదువులు చదవాలని అన్నారు. సరస్వతి నమస్తభ్యం అనే శ్లోకంతో విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి అన్ని రంగాలలో ప్రతిభ కనబర్చాలని సూచించారు. పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహ ప్రతిష్టాపన ద్వారా విద్యార్థులలో దైవ చింతన కలిగి ఉంటారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులతో అక్షరాభ్యసను చేయించారు. బాలబాలికలకు అల్పాహారం అంగన్‌వాడిటీచర్ అనురాధ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## దేవునిపడకల్ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల మంజూరు : మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : గత అసెంబ్లి ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దేవునిపడకల్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించారని దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం తెలిపారు. దేవునిపడకల్ గ్రామంలో బుదవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నిధుల నుండి మంజూరైన 10 లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగింది. గ్రామ అభివృధికోసం సహకరించి, అడిగి వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మాజీ సర్పంచ్ శ్రీశైలం గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, పడాకల్ ఎంపీటీసీ జోగు రమేష్, నాయకులు జగ్గారెడ్డి, భిక్షపతి, శంకర్, కృష్ణయ్య, మల్లేష్, పాండు, నవీన్, రమేష్, సత్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### బిఎంసిలోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో మహా సరస్వతి పూజ



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 14); బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలతో పాటు మహా సరస్వతి దేవికి పూజ కార్యక్రమం నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేందర్ నగర్ కాలనీలో లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాల ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో వసంత పంచమి పురస్కరించుకొని మహా సరస్వతి దేవి పూజ అంగరంగ వైభవంగా ఘనంగా చేశారు. చిన్నారులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో సరస్వతీ సన్నిధిలో వేద పండితుల చేత అక్షరాభ్యాసం చేయించారు.లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... సరస్వతి దేవి ఆశీస్సులు పొంది విద్యలో ఉన్నత స్థానంలో ఉండాలని లార్డ్స్ ఒలింపియాడ్ చైర్మన్ బీరప్ప విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### శెట్టిపల్లి అలివేలుమంగ వెంకటేశ్వర స్వామికి పూజలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 14 : మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం పూజలు ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ అలివేలు మంగ వెంకటేశ్వర స్వామికి గణపతి పూజ అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, బొడ్డు వంశీ, శివాజీ బారయ్య, పొనుగోటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న పల్లి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : మండల పరిదిలోని వీరన్నపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించాలని వీరన్నపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని బుదవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధికి తాను తప్పకుండా నిధులు కెటాయిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చనట్లు మాజీ సర్పంచ్ నాగమణి లింగంగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెక్కరి సాయిరెడ్డి, సాయి రెడ్డి, లింగం గౌడ్, బెక్కరి భాస్కర్ రెడ్డి, గ్రామ యువ నాయకులు బెక్కరీ సతీష్ రెడ్డి, రామ్ లక్ష్మణ్, మిన్నల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### పుల్వామా దాడిలో అమరులైన సైనికులకు ఏబీవీపీ నాయకుల నివాళులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14 ) స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమనగల్లు ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం పుల్వామాలో అమరులైన సైనికులకు ఏబీపీ నాయకులు ఎస్సై బలరాం నాయక్ లతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్లు ఎస్ఐ బాలురాం నాయక్ హాజరై మాట్లడుతూ అమరులైన సైనికుల త్యాగాలను ఆయన గుర్తు చేశారు. పుల్వామా దాడుల అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘం సేవకులు పాపిశెట్టి రాము, ఆమనగల్లు ఏ ఎస్ ఐ యాదయ్య కళాశాల ఉపాధ్యాయులు వెంకటేష్, మాస్టర్ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, చెన్నంశెట్టి మల్లేష్, ఎడవల్లి అంజి, శెట్టిమల్ల శంకర్, నేనావత్ సుమన్, ధూపం ఆంజనేయలు, మాస్టర్ డిగ్రీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదు..

### మీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 14); మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిర్ల హిల్స్ కు చెందిన పాశం నాగన్న (54) తప్పిపోయిడని ఇతను కొద్దిరోజులుగా మానసిక వ్యాధితో బాధ పడుతున్నాడని కుటుంబ సభ్యులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని అతని కుటుంబ సభ్యులు అతని కోసం చుట్టుపక్కల ప్రదేశాలలో బంధువులు మిత్రుల వద్ద విచారించారని కానీ తప్పిపోయిన వ్యక్తి యొక్క ఆచూకీ తెలియ రాలేదని నాగయ్య భార్య మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : నార్సింగి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌ను కౌన్సిలర్లు గంగిడి శివారెడ్డి, పత్తి ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యులు మహ్మద్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడికిలోను కాకుండా విద్యార్థులు శ్రద్ధగా చదవాలి

- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్
- కేజీబీవీలో ఘనంగా వీడ్కోలు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న దేవి కిషన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా శ్రద్ధగా చదవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విషయాల ఉపాధ్యాయులు ఆయా విషయాల్లో పరీక్షకు సిద్ధపడే విధానాలను, మార్కులు ఎక్కువగా సాధించే పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులకు వసతులు, సౌకర్యాలను కల్పించెందుకు మా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.విద్యార్థులు ప్రతికూల పరిస్థితులను లెక్క చేయకుండా రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం బాలికలు ఆటపాటలు, ఉపన్యాసాలు, హాస్య నాటికలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి

## నవీన ఆదర్శ పాఠశాలలో చిన్నారులతో అక్షరభ్యాసం



సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): వసంత పంచమిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో బుధవారం చిన్నారులతో అక్షరభ్యాసం చేయించారు. పాఠశాలలో సరస్వతి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారుల చిట్టి చేతులతో పలకలపై అక్షరాలు దిద్దించారు. అనంతరం పాఠశాల నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, కరస్పాండెంట్ లక్ష్మి, ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చిన్నారులతో అక్షరభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

# దౌల్తాబాద్ ఎంపీడీవోకు సన్మానం చేసిన ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్



ఎంపిడిఓకు సన్మానం చేస్తున్న దృశ్యం.

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః దౌల్తాబాద్ మండల నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన జి విజయలక్ష్మి నీ దౌల్తాబాద్ మండల ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ మరియు వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధిలో ఎంపీడీవో పాత్ర చాలా కీలకమని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్ ఏ ఈ శివకుమార్ మరియు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ఘనంగా జరిగిన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరీ 14)ః తాండూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ సంపత్ కుమార్ కుమారుడైనసుశాంత్ కుమార్.. లహార్య ల నిశ్చితార్థ వేడుకలు బుదవారం నాడు హైదరాబాద్ నగరం లోని ఓ హాల్ లో ఘనంగా జరిగాయి .తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపిపి పటేల్ విజయ్ కుమార్



దౌల్తాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః మండలంలోని సూరాయపల్లి గ్రామంలో సలింపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రొయ్యలి బాల్ రాజ్ నూతన గృహ ప్రవేశంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ బీఆర్ ఎస్ అధికార ప్రతినిధి సంతోష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు మాజీ సర్పంచ్ కాశప్ప రాకేశ్ పాల్గొన్నారు.

# పిఎం విశ్వకర్మ పథకంపై నేడు అవగాహన సదస్సు

## ★జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః పిఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ముఖ్యోద్దేశం సంప్రదాయ అసంఘటిత రంగాలలో స్వహస్తాలతో తయారు చేసిన పరికరాలు, ఉత్పత్తులు చేయు వారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు, నైపుణ్యం, వృత్తి కళాకారులు, హస్త, కళాకారులను మరింత అభివృద్ధి చేయడం కోసం అవగాహనపెంపొందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొననున్న ఈ సదస్సులో కుమ్మరులు, విశ్వ బ్రాహ్మణులు, స్వర్ణకారులు, శిల్పులు, కమ్మరులు మొదలైన వృత్తులలో సంప్రదాయ చేతివృత్తుల వారు, హస్త కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## ఘనంగా పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్

# కుర్ర శివ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః పీర్జాదిగూడ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కె ఎస్కె యువసేన, అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాలలో శివకుమార్ గౌడ్ పాల్గొని అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి తో పాటుగా కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశంరాజు యాదవ్, వివిధ పార్టీల నేతలు పాల్గొని శివకుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. 17వ డివిజన్ పరిధిలోని వెంకటసాయి నగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీలో అభిమానులు ఊరేగింపు ర్యాలీలు చేపట్టి ఉచిత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయగా అమ్మఒడి అనాథ ఆశ్రమంలో అన్నదానం,ఉచితంగా పండ్ల పంపిణీ. కార్యక్రమాలను చేపట్టారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# నూతనంగా ఎంపిడిఓగా మహేష్ బాబు



దోమ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః దోమ మండల నూతన ఎంపిడిఓగా మహేష్ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇంతకుముందు చౌదరి గూడెం మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై దోమ మండలానికి వచ్చారు.ఇక్కడ ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్న సిటి.జయరాం నల్గొండ జిల్లా కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానని, మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల మండల నూతన ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్ బాధ్యతలు స్వీకరణ



రామకృష్ణ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః కుల్కచర్ల మండల నూతన ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నాగవేణి యాదాద్రి భువనగిరికి బదిలీ కాగా రంగారెడ్డి జిల్లా కర్తాల్ నుండి రామకృష్ణ నాయక్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

- రోడ్డు ప్రమాదలను నివారించాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలలో వాహనదారులకు రోడ్డు రవాణా పైన అవగాహన కల్గించడం జరిగిందని జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాలు నేటితో ముగిశాయని తెలిపారు. రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని, ఒక్కరి నిర్లక్ష్యం ఒకరికి శాపంగా మారుతుందని చెప్పారు. రోడ్డు ప్రయాణం లేకుండా మనషి మానగడ లేదని, మనషి ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకొనే వరకు ప్రతి ఒక్కరికీ రోడ్డు లేనిదే జీవనం లేదని చెప్పారు. జీవితంలో ఇంత ప్రాముఖ్యత ఉన్నటువంటి రోడ్డులను మనం సక్రమంగా, రోడ్డు భద్రత విద్యా ను పాటించకుండా ఉపయోగించుకున్నట్లు అయితే రోడ్డు లు యమపాశాలుగా మారే అవకాశం ఉందన్నారు. కావున కుటుంబ సభ్యులను ప్రత్యేక దృష్టిలో పెట్టు పిల్లలు, ఉద్యోగులు, డ్రైవర్లు మొదలగు వారు బయటకు వెళ్ళే సమయంలో రోడ్డు భద్రత నియమాలు తప్పని సరిగా పాటించేటట్లు చూడాలని తెలిపారు. మైనర్ పిల్లలకు తల్లితండ్రులు ఎట్టి పరిస్థితిలో వాహనాలు ఇవ్వకూడదన్నారు. మైనర్ పిల్లలు వాహనాలతో పట్టుబడితే తల్లితండ్రుల పైన కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇచ్చినట్లు అయితే అ యజమానులపైన కూడా చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని, ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ మరియు 4 వీలర్స్ అ పై వాళ్ళు తప్పని సరిగా సీట్ బెల్ట్ పెట్టుకొనే వాహనాలు నడపాలన్నారు. డ్రంక్ – డ్రైవ్ చేయకూడదని, చేసిన వారికి కఠినమైన చర్యలు తీసుకుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే వారి దగ్గర అన్నీ రకాల పత్రాలు కల్గిఉండాలని, తల్లితండ్రులు పిల్లలకు వాహనాలు ఇప్పించే ముందు వారికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత విద్యా యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని అవగాహన కల్పించుకొని రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగం కావాలని ఆయన కోరారు.

# లార్డ్స్ హై స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి

- విద్యార్థులకు అన్ని రంగాలలో ప్రావీణ్యులు
- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పాటించే ఆచారాలు





బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14); విద్యార్థులను అన్ని రంగాలలో ప్రావీణ్యులను చేస్తూ, మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ఆచారాలు పాటించే విధంగా లార్డ్స్ హై స్కూల్లో ఉన్నదన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ పాఠశాల ప్రాంగణంలో జ్ఞాన ప్రదాత.. విద్యా దేవత అయిన సరస్వతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేదపండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వసంతం పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహా సరస్వతి నీ పూజించి చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ సంస్థ చైర్మన్ సిద్దల బీరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా లార్డ్స్ పాఠశాల వైస్ చైర్మన్ బేర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సరస్వతి దేవికి ప్రతీక లుగా ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో ప్రావీణ్యులను చేస్తున్నామన్నారు. లార్డ్స్ స్కూల్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... అన్ని రంగాలలో వారిని, విద్య నందించడమే కాకుండా మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రాముఖ్యతను కూడా విద్యార్థులకు తెలుపుతూ వారిని భావిభారత పౌరులుగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, డిన్ సతీష్, ఇన్చార్జి రేఖా సాగర్, విద్యార్థుల బృందం, తల్లిదండ్రులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు
- భూస్థాపిత దిశగా మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ
కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్



కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 14):భూస్థాపిత దిశగా మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీయని కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్ అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రఘుమా రెడ్డి, కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజక వర్గం కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, కూన యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ కరోళ్ల రాములు ముదిరాజ్,మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి ,మొలగాసి.శ్రీనివాస్ ముదిరాజ్,ఐ.మైసయ్య ముదిరాజ్, ఓఆం నాయుమ్, చందు,కూన ప్రవీణ్ మాజీ వార్డు మెంబర్, తుమ్మలు అంజయ్య గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ చేరిన ప్రతి ఒక్కరికి మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాగతం, ఈ కార్యక్రమం లో పాల్గొన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దశరథ, మాజీ ఎంపీటీసీ ప్రేమలత లాజర్, కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ పాండు నాయక్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు అల్లే కుమార్,రాఘవేందర్ రెడ్డి,తిరుపతయ్య,కాకి యాదగిరి, గడగూటి జంగయ్య,హరికృష్ణ,ఉప్పు గడ్డ ఉప సర్పంచ్ రాజ్ నాయక్,నారాయణ,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తడి,పొడి చెత్తపై అవగాహన కౌన్సిలర్ యాదగిరి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి14):జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డులో వెల్డింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్) కార్యక్రమంలో భాగంగా తడి,పొడి చెత్త వేరు చేయడం గురించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడమల యాదగిరి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ 16 వార్డులో ఉన్న ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని అన్నారు.కాలనీ లోని ప్రజలు రోడ్డుపై చెత్తను వేయకుండా, మున్సిపల్ చెత్త ఆటో ట్రాలీలోని వేయాలని సూచించారు.చెత్త వేసే సమయంలో తడి,పొడి చెత్తను వేరుచేసి చెత్త ఆటో ట్రాలీలో వేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ప్రజలు జల్ పల్లి శానిటేషన్ సిబ్బంది వావ్ కార్యక్రమం సంస్థ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జడ్పి సీఈవోగా ఎం.సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): వికారాబాద్ జడ్పీ సీఈఓగా ఎం.సుధీర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు వికారాబాద్ జెడ్పీ సీఈఓగా పనిచేసిన కే. జానకి రెడ్డి సంగారెడ్డి జడ్పి సీఈవోగా బదిలీ కాగా ఆయన స్థానంలో నిర్మల్ జడ్పీ సీఈఓగా పనిచేస్తున్న ఎం.సుదీర్ ను నియమించారు. దీంతో వికారాబాద్ జడ్పి సీఈవోగా ఎం.సుధీర్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు.

## వికారాబాద్ జడ్పి డిప్యూటీ సీఈఓగా ఎన్. వసంత



వికారాబాద్ జడ్పి డిప్యూటీ సీఈఓగా ఎన్.వసంత బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు వికారాబాద్ జడ్పి డిప్యూటీ సీఈఓగా పనిచేసిన ఎన్. సుభాషిణి రంగారెడ్డి జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓగా బదిలీ కాగా ఆమె స్థానంలో జనగామ జడ్పీ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తున్న ఎన్.వసంతను నియమించారు.

# జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు



విద్యార్థులతో ప్రిన్సిపాల్ బల్‌రాం, అధ్యాపకుడు రమేశ్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో కొడంగల్ మండలంలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం వెలువడిన పరీక్షా ఫలితాల్లో కళాశాలకు చెందిన ఇంటర్మీడియేట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కిషన్ (65.89 %), రాహుల్ చౌహన్ (59.67%), అఖిల్ (52.13%), నవీన్ (49.57%) ప్రతిభ చాటారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ బల్‌రాం, అధ్యాపకులు రమేశ్ తదితరులు అభినందించారు. జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో సైతం మంచి ప్రతిభతో ర్యాంకులు సాధించాలన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిణిగా యు. అరుంధతి



మర్యాద పూర్వాంకంగా జిల్లా కలెక్టర్‌ని కలిసిన డిపిఆర్వో అరుంధతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,14):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిణిగా యు. అరుంధతి నియామకం అయ్యారు.ఆమెబుధవారం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించి మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ని కలిశారు. గతంలో ఆమె హైదరాబాద్ జిల్లాలో అదనపు పౌర సంబంధాల శాఖ అధికారిణి గా విధులు నిర్వహించారు.

# విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కరాటేలో శిక్షణ

**● విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్న ఎస్ ఎస్ జీ హై స్కూల్ యాజమాన్యం ● ప్రత్యేక శిక్షకులతో ప్రతిరోజూ ఉదయం గంట సేపు శిక్షణ ● సద్వినియోగం చేసుకుంటున్న స్టూడెంట్స్**



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడ పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుల కోసం బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. విద్యార్థిని విద్యార్థులకు చదువు ఒక్కటే సరిపోదని... వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని మేడ్చల్ పట్టణంలోని ఎస్ఎస్జీ హై స్కూల్ భావించింది. ఇందుకోసం పాఠశాల యాజమాన్యం కరాటేలో నిపుణులైన శిక్షకులతో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నారు. ఈ కరాటే శిక్షణ తరగతులు ప్రతిరోజూ ఉదయం సమయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులకు కరాటేలో శిక్షణ కొనసాగుతున్నది. ఈ శిక్షణతో తమ పిల్లలు ఎలాంటి ఘటనైనా ఎదుర్కొంటారనే నమ్మకం తమలో కలిగిందని పలువురు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. దీంతో పాటు శిక్షణ ఇచ్చేందుకు నిపుణులైన కరాటే మాస్టర్లను ఎంపిక చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. శిక్షణలో భాగంగా వారు బాలికలకు వివిధ అంశాల్లో ఎదురయ్యే ఘటనలపై ఆత్మరక్షణలో మెళకువలు నేర్పిస్తారన్నారు. విద్యార్థినులు వివిధ ప్రాంతాల నుంచి మేడ్చల్ పట్టణంలోని పాఠశాలకు వచ్చి వెళ్తుంటారని.. ఆ సమయంలో ఎలాంటి ఘటనలు జరిగినా వాటిని అధిగమించి.. తమను తాము కాపాడుకునేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థినులకు చదువుతోపాటు సెల్ఫ్ డిఫెన్స్ కోసం ఉచితంగా కరాటేలో శిక్షణ ఇప్పిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. కరాటేలో శిక్షణతో భవితకు రక్షణగా ఉంటుందని పేర్కొన్నారు.



**బాలికల్లో మనోధైర్యం పెరుగుతుంది**
**: సామ రాధాకృష్ణ, ఎస్ ఎస్ జీ హై స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్**

కరాటే నేర్చుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మనోధైర్యం పెరుగుతుంది. ఎలాంటి ఘటనలు ఎదురైనా ఎదుర్కొంటామనే ధీమా వారికి వస్తుంది. ప్రతి రోజు విద్యార్థిని విద్యార్థులకు ఈ తరగతులు కొనసాగుతాయి. ఇందులో విద్యార్థినులు ఎలాంటి ఘటనలు ఎదురైనా తమను తాము రక్షించుకునేలా శిక్షకులు వారిని తీర్చిదిద్దుతున్నారు. నాణ్యమైన విద్యతోపాటు కరాటేలో శిక్షణ ఇప్పిస్తుండటంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ఎంతో ధైర్యంగా ఉన్నది**
**: ఎస్.మానస, పదవ తరగతి**



మా పాఠశాలలో ఆత్మరక్షణ కోసం కరాటేను నేర్పిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం సమయంలో కరాటే మాస్టర్ పలు మెళకువలు చెబుతున్నారు. తమను తాము ఎలా రక్షించుకోవాలో సూచిస్తున్నారు. దీంతో ఎదుటి వారిని ఎదుర్కొంటామనే నమ్మకం కలుగుతున్నది.

# క్షతగాత్రుని ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 14):ఘట్‌కేసర్ మండల పరిధిలోని శివారెడ్డి గూడ చౌరస్తా వద్ద జరిగిన ఆక్సిడెంట్ లో రాంపల్లి గ్రామానికీ చెందిన ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి, ఘట్కేసర్ నుండీ తమ గ్రామానికీ బైక్ మీద ప్రయాణిస్తున్న యువకులను గుర్తు తెలియని వాహనం బలంగా డీ కొట్టడంతో ప్రశాంత్,32 సం, మరియు శ్రీకాంత్, 26సం,అనే యువకులకు తీవ్ర గాయాలయ్యాయి, ప్రశాంత్ అనే యువకుని కడుపు భాగంలో పెద్ద గాయం జరిగి ప్రేగులు బయటకు రావడంతో తోటి ప్రయాణికులు భయబ్రాంతులకు గురి అయ్యారు, రక్తపు మడుగులో పడి ఉన్న అతడిని చూసిన తోటి ప్రయాణికులు, 108 కు సమాచారం అందించారు, సమాచారాన్ని అందుకున్న కీసర 108 సిబ్బంది, ఈ.ఏమ్.టి చిత్రం రవి, పైలట్ రాంచందర్ లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చేరుకొని క్షత-గాత్రులను అంబులెన్స్ లోకి తీసుకొని ఆక్సీజన్ సరఫరా



చేస్తూ అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి, క్షతగాత్రుడు ప్రాణ ప్రాయ స్థితిలో ఉన్నాడు అని గమనించి, రక్త స్రావం కాకుండా అదుపు చేసి, బయటకు వచ్చిన ప్రేగులను సున్నితంగా మెత్తటి స్టెరైల్ క్లాత్ తో కప్పి, పొడిపారకుండ ఉండేలాగా నార్మల్ సెలైన్ వాటర్ ను క్లాత్ మీద అప్లయ్ చేసి, గ్లూకోజ్ ద్రవాలను ఎక్కిస్తూ, ఎప్పటికప్పుడు నాడీ చెక్ చేసుకుంటు, ఎమర్జెన్సీ డాక్టర్ల సలహాలు సూచనలను సక్రమంగా అమలు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారిని వేగంగా అతి తక్కువ సమయంలో గాంధీ ఆసుపత్రికి తరలించారు, అయితే గాంధీ ఆసుపత్రి డాక్టర్లు క్షతగాత్రులను పరిశీలించి చూసి, వారికి సరైన సమయంలో,108 సిబ్బంది అందించిన వైద్య సేవలను వారు మెచ్చుకొని, గుడ్ పర్ఫామెన్స్ అని కొనియాడారు, ఇలాంటి సందర్భాల్లో, ఉన్న బాధితులకు తొందరగా ట్రీట్మెంట్ అందించాల్సి ఉంటుంది, కానీ మన కీసర 108 సిబ్బంది చిత్రం రవి బృందం వారికి అందించిన వైద్య సేవల వల్ల వారు హాస్పటల్ వరకు ప్రాణంతో రావడం జరిగింది అని గాంధీ ఆసుపత్రి వైద్యులు ప్రసంచి, కీసర 108 సిబ్బంది సేవలను కొనియాడారు.

# సంస్కృతి టౌన్ షిప్‌లో వైభవంగా శ్రీ గిరి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకు వెళుతున్న బి.హరి ప్రసాద్ రావు.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 14) : పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్ లో శ్రీ గిరి వెంకటేశ్వర స్వామి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేదపండితుల మత్రోచ్ఛరణల మధ్య పచ్చటి పందిరిలో బుధవారం వైభవంగా జరిగింది. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్, సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో బిజేపి పార్టీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, ఘట్ కేసర్ మండల ఎంపిపి ఏనుగు సుదర్శణ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు హరిప్రసాద్ రావు సుదర్శణ్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



ఎంపీపీ సుదర్శన్ రెడ్డిని సత్కరిస్తున్న బి.హరి ప్రసాద్ రావు.

## బండి కుటుంబానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పరామర్శ



నివాళ్లు అర్పించిన నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బండి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి సతీష్ గౌడ్ మాతృమూర్తి బండి జంగమ్మ గత ఆదివారం పరపదించారు. బుధవారం బండి నివాసం వద్ద ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో మల్లారెడ్డి, నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్. కార్పొరేటర్లు. వివిధ పార్టీల నేతలు హాజరై బండి జంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బండి సోదరులకు చామకురా మల్లారెడ్డి ఆత్మస్థైర్యాన్ని నింపారు.

## మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా బి.నాగిరెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14) :మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా బి.నాగిరెడ్డి మేడ్చల్ మున్సిపల్ శాఖ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన బి.నాగిరెడ్డి బదిలీల్లో భాగంగా మేడ్చల్ కు రాగా మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన టి.ఎస్.వి.ఎన్ త్రిలేశ్వర్ ఫిర్జాధిగూడ మున్సిపల్ కమీషనర్ గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మేడ్చల్ నూతన మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి లిసూర్య ప్రతినిధిలితో మాట్లాడుతూ మేడ్చల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, పట్టణ ప్రజలకు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మేడ్చల్ మున్సిపల్ శాఖలో ఏ పని అయినా కార్యాలయంలోని అధికారులతో చేయించుకోవాలని మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు.

## శామీర్‌పేట ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన మమతా బాయి





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14) : శామీర్‌పేట ఎంపిడిఓగా మమతాబాయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన మమతా బాయి ని శామీర్‌పేట ఎంపీపీ ఎల్లుబాయి, జెడ్పీటీసీ మహాంకాళి అనితా లాలయ్య, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్‌లు మమతా బాయికి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అనితా లాలయ్య, అఫ్జల్ ఖాన్‌లు మాట్లాడుతూ.... నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మమతాబాయికి అన్ని విదాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బుర్కవెంకటేష్, తాడెం కుమార్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల తహసిల్దార్‌గా వెంకటేష్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః బషీరాబాద్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయానికి తాసిల్దార్ వెంకటస్వామి బదిలీపై వెళ్లగా అతని స్థలంలో నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న వై వెంకటేష్ గతంలో వికారాబాద్ జిల్లా విధులు నిర్వహించారు.

# యువత భవితకు భరోసా సెట్విన్

● మేడిపల్లి సెట్విన్ సెంటర్ కో– ఆర్డినేటర్ వనజ



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి, విద్యలలో యువత భవితకు సెట్విన్ ద్వారా ఉజ్వల భవిష్యత్తు కలుగుతుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సెట్విన్ సెంటర్ కో–ఆర్డినేటర్ వనజ తెలిపారు. నగరంలోని వివిధ కేంద్రాలలో వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు మేడిపల్లి సెంటర్లో గత మూడు రోజుల పాటు పరీక్షల నిర్వహణ ప్రక్రియను చేపట్టినట్లు బుధవారం ఆమె పేర్కొన్నారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో సుమారు 250 మంది విద్యార్థిని, విద్యార్థులకు మేడిపల్లి సెంటర్లో పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 3 రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మేర మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, ఆసక్తి కలిగిన వారు వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు.



## వికారాబాద్, తాండూరు డీఎస్పీలు నర్సింలు, శేఖర్ గౌడ్ బదిలీ

● వికారాబాద్, తాండూరు కొత్త డీఎస్పీలుగా సి. అంజయ్య, కే.బాలక్రిష్ణ రెడ్డి ● ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ రవి గుప్తా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః జిల్లాలో వికారాబాద్, తాండూరు డీఎస్పీలు నర్సింలు ,జీ. శేఖర్ గౌడ్ బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వికారాబాద్, తాండూరు డీఎస్పీలు నర్సింలు, శేఖర్ గౌడ్ లను డీజీపీ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. వికారాబాద్ డీఎస్పీ నర్సింలు స్థానంలో వికారాబాద్ కొత్త డీఎస్పీగా సి.అంజయ్యని, తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ స్థానంలో తాండూరు కొత్త డీఎస్పీగా బాలక్రిష్ణ రెడ్డిని నియమించినట్లు అదే ఉత్తర్వుల్లో వెల్లడించారు. వికారాబాద్, తాండూరు కొత్త డీఎస్పీలు అంజయ్య, బాలక్రిష్ణ రెడ్డిలు నేడు లేదా రేపు బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

## తాండూరు డీఎస్పీగా కె. బాల కృష్ణ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః గతంలో సైబర్ క్రైమ్‌తో పాటు ఇబ్రహీంపట్నంలో పనిచేసిన బాల కృష్ణ రెడ్డికి తాండూరు డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. ఇక్కడ పనిచేసిన శేఖర్ గౌడ్‌ను డీజీపీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. శేఖర్ గౌడ్ ప్రతి ఒక్కరితో కలిసిమెలసి ఉంటూ ముందుకు సాగే వారు. శేఖర్ గౌడ్‌ను అతి తొందరలో బదిలీ చేయడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎంపీ ఎన్నికల వరకు ఉండాల్సి ఉండేదని పలువురు అంటున్నారు.

## తెలంగాణ మోడల్‌స్కూల్స్‌లో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

★ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః జిల్లాలోని తెలంగాణ మోడల్ స్కూల్స్‌లలో 2024–25 విద్యా సంవత్సరమునకు గాను 6వ తరగతిలో మొత్తం 100 సీట్లకు, అలాగే 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలిన ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఈఓ రేణుకాదేవి తెలిపారు. ఈ నెల 22 లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. అడ్మిషన్ పొందుటకు గాను ఎస్సీ, బీసీ, ఎస్టీ, పిహెచ్‌సి, ఈడబ్ల్యుసి విద్యార్థులు రూ. 125, అలాగ్నే ఓసి విద్యార్థులు రూ. 200 రుసుము ఆన్లైన్ లో చెల్లించాల్సి వుంటుందన్నారు. మిగతా సమాచారం కోసం http://telanganams.cgg.gov.in వెబ్సైట్‌ను సంప్రదించాలన్నారు.

## పాంబండ శివక్షేత్రంలో శివమాలను ధరించిన శివస్వాములు



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః దోమ మండల పరిధిలో ని బుద్లాపుర్ గ్రామం లోని చంద్ర్య నాయక్ తాండా స్వాములు అర్థ మండల దీక్షను చేపట్టడం గురించి శివ మాలను పాంబండ శివ క్షేత్రంలో శ్రీ శ్రీ కిషన్ గురు స్వామి ఆధ్వర్యంలో హిరామన్, జంగయ్య, తుల్చ, హర్య, రాజేందర్, సంతోష్, రాజు, వినోద్, కేతావత్ శ్రీను, వడిత్యా శ్రీనివాస్, శివ, భోజ్జ , చందు, రోహిత్, భాస్కర్, రమేష్, లోకేష్ , విష్ణు ,అరవింద్, స్వాములు మాలలు ధరించారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన నర్సింహులు



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః నూతన మండల అభివృద్ధి అధికారిగా నర్సింహులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా వికారాబాద్ సూపర్డెంట్‌గా పనిచేస్తున్న చెన్నారెడ్డి ఇంచార్జ్ ఎంపీడీవోగా పనిచేశారు. నూతనంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నుండి బదిలీపై వచ్చిన నర్సింహులు నూతన ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓకు ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్, గ్రామపంచాయితీ కార్యదర్శిలు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



వెంకటయ్యగౌడ్‌ను సన్మానిస్తున్న పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటయ్యగౌడ్ జన్మదిన వేడుకల్లో పార్టీ కొడంగల్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని రుద్రారంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వారు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దేముల్ పోలీసు స్టేషన్‌ను సందర్శించిన రూరల్ సిఐ అశోక్ గౌడ్.



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ను తాండూరు రూరల్ సి ఐ అశోక్ గౌడ్ సందర్శించారు. పోలీసు స్టేషన్ సిబ్బంధితో మాట్లాడి వారి యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నాడు మరియు పెద్దేముల్ మండలానికి చెందిన పాత నేరస్తుల హిస్టరీ షీట్స్ ఓపెన్ చేసిన వ్యక్తులను మాట్లాడి రాబోయే లోక్ సభ ఎనికలను దృష్టిలో ఉంచుకొని వారు సత్ప్రవర్తన తో ఉండాలని మరియు ఇక ముందు ఎలాంటి కేసులలో జ్యోఖ్యం చేసుకోవొద్దని మి మీద పోలీస్ నిఘా ఉంటుంది అని వారిని హెచ్చరించినారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ వెనుక పెద్దేముల్ ఎస్ ఐ గిరి ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః దోమ మండల పరిధిలోని గంజిపల్లి తండా కాంగ్రెస్ నాయకులు ప్రభు నాయక్ మనువరాలు వివాహవేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈడిగి రమేష్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ సింఘ్ పాల్గొన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



దోమ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః దోమ మండల సూర్య రిపోర్టర్ బద్రి బందువు వివాహ మహోత్సవానికి చిట్యాల గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డితదితరులు పాలుగోన్నారు.